# అద్దంలో నిజాలు ★★★

★ రచన: సులోచన ★

భుజంగరావు రోజూ చూస్తున్నాడు: ఆమె ఆ మలుపులో భుజాన కర్రలు పెట్టుకొని వొచ్చేపోయే జనాన్ని చూస్తూ అమ్ముకోవటం. ఆమెమీద మనస్సు పోయింది, భుజంగరావుకు. ఏ స్త్రీలో స్త్రీత్వంలోలేని అందం ఆమెలో కనపడింది. భుజంగరావుకు పెళ్ళి కాలేదు. సంబంధాలు చాలా వస్తున్నాయి. కట్నం చాల లేదనే నెపంతో తిరగగొట్టేస్తున్నాడు వాళ్ళ నాన్న.

ఎలాగైనా ఆమెను అనుభవించాలనే కోరిక పదిరోజులుగా పీడిస్తూంది; భుజంగరావును. అయితే ఒకటి ఆలోచించాడు, ఆమె హీనజాతికి చెందిన స్త్రీ, ఏ దొమ్మరిదో, ఎరికలదో; వాళ్లు డబ్బుకోసం - కాఫీ త్రాగితే అయిపోయే డబ్బు కోసం-ఏపనైనా చేయటానికి వెనుతీయరు. వీలునీ ధర్మాన్నీ, దేశంయొక్క న్యాయాన్నీ చూడరు- నాలుగు డబ్బులిస్తే తేలిగ్గా వస్తారు: సంతోష పెడతారు.

ఆ ఆలోచన ఎప్పుడైతే వచ్చిందో, ఆమెను అనుభవించినంత సంతోషపడ్డాడు, భుజంగరావు.

ఆమె భుజంగరావుకంటె కనీసం అయిదు సంవత్సరాలైనా పెద్దదై యుంటుంది- హీనజాతికి చెందిన స్త్రీ; డబ్బుకోసం - జీవించటంకోసం, పదునాలుగో సంవత్సరంనుంచీ మానాన్ని అన్ని రకాల పురుషులవశం చేసినస్త్రీ. రిక్షాలాగేవాళ్ళ దగ్గర్నుంచీ ఆమెను అనుభవించారు - రోజుకు నలుగురూ - అయిదుగురూ! భుజంగరావు ఇంత కలవాడు, అంతో ఇంతో హోదాకి చెందినవాడు, ఆపైన చదువుకొన్నవాడు -రేపోమాపో అయిదెకరాల కట్నం తెచ్చే భార్యను పొందగలవాడు - అటువంటివాడు ఆమె వలలో పడటానికి ఉబటాటపడుతున్నాడంటే, భుజంగరావును నిందించని నరమానవు డుండడు? కాని మనం ఏమనుకొన్నా భుజంగరావుకు ఆమె పతివ్రతామ తల్లి. అందంలో అప్సరస- ఎంగిలిపడ్డ పెదాలు గులాబీ ప్రసూనాలు; కళ్లు, డబ్బుకోసం అందర్నీ ఆకర్షించేకళ్లు - శశివారిజాలు.

ఆమెనుగురించి యింతమంచి అభిప్రాయమున్నా ఆ మలుపులో నిలుచున్నప్పుడు ఒంటరిగా వెళ్ళి, తన వెచ్చని తియ్యనికోర్కె వెలువరించటానికి జంకుతున్నాడు, భుజంగరావు. తన్నెరిగినవాళ్ళు, తను గౌరవంతుడని అనుకునే వాళ్ళు, ఎవరన్నా చూస్తారేమోనన్న భయం భుజంగరావును వేధిస్తూవుంది. ఇక్కడ మళ్ళా గౌరవం - హోదా - వీటికి భంగమని తలపోత. ఏది ఎలా అనుకొన్నా చేసినా, విడిచినా అవతల ఇంతవున్నవాళ్ళకు తగిపోతుంది.

తెగించి ఒకనాడు అడిగాడు, ముల్లుకర్రకొనే నెపంతో ఆమె దగ్గరవెళ్లి - ఆమె అంగీకరించింది - అయిదు రూపాయలు కావాలన్నది. రేపు సాయంత్రం ఏడుగంటలకి యిక్కడకే రమ్మని అన్నది - ఆ తరువాత తన యింటికి తీసుకెళ్తానన్నది - భుజంగరావు సరేనని యివతలకొచ్చి చుట్టూచూశాడు, ఎవరైనా చూశారేమోనని; తన కోర్కెను ఎవరైనా గుర్తించగలిగారేమోనని,

మరునాడు సరిగ్గా ఏడుగంటలకు భుజంగరావు వచ్చి నిలుచున్నాడు, ఆమెకు కొంచెం దూరంగా కిళ్ళీకొట్టువంకచూస్తూ. ఆమె వెళదామా అన్నది సరేనని బయలుదేరాడు. ఆమె ముందూ, భుజంగరావు వెనుక. బజార్లు త్రిప్పింది. గొందులు దాటించింది. మరీ చిన్న గొందులగుండా తీసుకెళుతున్నది మధ్యలో 'తెచ్చారా డబ్బూ' అని అన్నది ఆమె. 'తేకుండా ఎందుకు వస్తాను' మళ్లీ సంభాషణ లేదు.

తీసుకువెళ్ళి తీసుకువెళ్ళి ఒక తాటాకు గుడిసెదగ్గరకు ఆపింది. లోనకుతీసుకు వెళ్ళింది

ఆ తాటాకుల గుడిసె. చుట్టూవున్న మురుగ కంపు బావుండలేదుగాని ఆమెను అనుభవించటంలో ఒక గొప్ప సౌఖ్యం దొరికింది భుజం?

రావుకు. రాత్రి పదకొండింగంటలకు గుడిసి బయ టికి వచ్చి, ప్రక్కన యెవరో మాట్లాడుతూంటే వింటున్నాడు. తను రోజూ వినే గొంతు లాగానే వున్నది. ఇంకొంచం ముందుకువచ్చి చూస్తే - తన తండ్రే! ఆమె తల్లితో మాట్లాడు తున్నాడు, భుజంగరావుకు చిరుచెమట్లు పోసినయ్. ఆమె ఇంకా లోపల ఏంచేస్తుంది? అంటున్నాడు. ఏదో సాకులు చెపుతూంది ఆమె తల్లి. మెల్లగా ఆ సందుగొందుల్లోగుండా వెళ్లి బజార్నుపడ్డాడు, బ్రతుకుజీవుడా అంటూ.

వారానికి రెండుసార్లు తక్కువలేకుండా ఆమెను అనుభవించుతూన్నా తండ్రికంటపడ కుండా తప్పించుకోగలుగుతున్నాడు భుజంగ రావు. ఒకనాడు తన తండ్రివిషయం అడిగాడు ఆమెను. పేరు చెప్పింది. తన తండ్రిపేరే. వారానికి మూడుసార్లు రిక్షామీద వూరు మాటు మణిగినాక వస్తాడట, తెల్లవారేటప్పటికి వెళతాడట. నెలకి యింతని యిస్తాడట. భుజంగరావు నిజంగా ఎన్నడూ వూహించలేదు తన తండ్రి యిటు వంటివాడని.

కొన్నాళ్ల గడిచాక భుజంగరావు తండ్రికితెలి సిందిభుజంగరావు సరిగాయింటికి రావడములేదని. తండ్రి అడిగాడు - కారణమేమిటని-భుజంగ రావు ఏదో చెప్పాడు. చప్పగా నమ్మించక పోయాడు-నిజం బైటపడ్డాక అన్నాడు.

"ఛీ ఛీ ఇటువంటి పనులుట్రా నీవు చేసేది- ఆ కూడు ఎలా తినబుద్ధయిందిరా - దొమ్మరి కూడు. ఇంత బ్రతుకూ బ్రతుకుతూ నాకొడుకై నాకూ నాహోదాకీ, వంశానికీ అగౌరవం తెస్తావా? బుద్ధిలేదూ, జ్ఞానంలేదూ, మళ్లీ చదువు కున్నావు. యెవరన్నావింటే నోట్లో ఉమ్మేస్తారు. ఈ వూళ్లో నేనెంత గౌరవంగా వుంటున్నానో, యెంత నీతిగా వర్తిస్తున్నానో - తెలియకుండా ఇటువంటి పనులుచేసి నాకు అప్రతిష్ఠ తెస్తా వుట్రా! నేటినుంచీ గుమ్మంకదులు, రాత్రిపూట ఏంచేస్తానో!"

భుజంగరావుకు ఒక అనుమానం వేసింది. నిజంగా తన తండ్రేనా ఈ మాటలు అంటు వ్నది, అనగలుగుతున్నది - ఆ దొమ్మరిదాన్ని రోజూ వూరు మాటుమణిగాక రిక్షాలోవెళ్ళి అనుభవించే తన తండ్రేనా తన్ను విందించేది??


కె. యం. యస్. లక్ష్మణయ్యర్ అండ్ సన్స్

లిమిటెడ్.

రంగునూలుడిపార్టుమెంటు

11. మన్ జనకారవీధి, మధుర (S. I)

మేము గ్యారంటీ అయిన రంగులనే అద్దకము చేయుచున్నాము.

మేము అన్ని నెంబర్లులోను మధుర మిల్సు నూలునే వాడుచున్నాము.

మా "జండా" మరియు "దివాలి" ట్రేడ్ మార్కు బొమ్మలు

దక్షిణ ఇండియా అంతటను ప్రసిద్ధి చెందినవి.